క్లుప్తంగా

బతుకమ్మ వేడుకలు

రాయపర్తి : మండలంలోని గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు సోమవారం మూడో రోజుకు చేరుకున్నాయి. కొండాపురంలో చిన్నారులు బతుకమ్మ పండగ ఆడుతూ సందడి చేశారు. సద్దుల బతుకమ్మ వరకు బతుకమ్మ వేడుకలను నిర్వహించి గ్రామాల్లోని చెరువుల వద్ద పండగ నిర్వహిస్తున్నారు.

ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ అందజేత



పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండ గ్రామానికి చెందిన చెవులపల్లి సుమన్ గతంలో కరోనాతో మృతి చెందగా గ్రామస్తులు, యువత కలిసి అతడి భార్య ఉష, కొడుకు పేరిట రూ.లక్ష బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి సోమవారం బాండ్ అందజేశారు. ఆర్థిక సాయం అందించిన గ్రామస్తులకు సుమన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

స్వార్థంతోనే కాంగ్రెస్‌లో రేవూరి ప్రకాశ్‌రెడ్డి చేరిక



నర్సంపేట : రేవూరి ప్రకాశ్‌రెడ్డి స్వార్థంతోనే కాంగ్రెస్‌లో చేరారని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు ఆరోపించారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవూరి ప్రకాశ్‌రెడ్డి స్వార్థ రాజకీయం కోసం పార్టీని, కార్యకర్తలను మోసం చేశాడని తెలిపారు. పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు తదుపరి కార్యాచరణ ఉంటుందని చెప్పారు. తొలుత భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకురాలు కుంజా సత్యవతి మృతి పట్ల సంతాపం తెలిపారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపసర్పంచ్ మృతి



నల్లబెల్లి : మండలంలోని కొండాపూర్ గ్రామ ఉప సర్పంచ్ బొమ్మిడి మన్ మోహన్‌రెడ్డి(40) అనారోగ్యంతో బాధపడుతూ ఎంజీఎంలో పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. మన్‌మోహన్‌రెడ్డి కొంతకాలంగా లివర్ సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు. సోమవారం తెల్లవారుజామున కడుపులో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఎంజీఎంలో చేర్చారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ పరిస్థితి విష మించి మృతి చెందాడు. ఆయన ఉపసర్పంచ్‌గా మూడు సార్లు ప్రజలకు సేవలు అందించారు. మన్‌మోహన్‌రెడ్డి మృతదేహాన్ని ఎంపీటీసీ కూచన ప్రకాశ్, సర్పంచ్ గూబ తిరుపతమ్మ, పంచాయతీ కార్యదర్శి రజిత నివాళులర్పించారు. ఉపసర్పంచ్ మృతి పట్ల సంతాపం తెలిపారు. మృతుడికి భార్య భాగ్యలక్ష్మి, ఇద్దరు పిల్లలున్నారు.

నివాళి



రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గట్ల శ్రీలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా ఆమె మృతదేహానికి జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ సోమవారం నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గుగులోతు జాజునాయక్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి టీడీపీ నాయకుల పరామర్శ

పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండకు చెందిన చెవులపల్లి సంతోశ్ భార్య రాజ్యలక్ష్మి సర్పంచ్ గటిక సుష్మ మహేశ్ కుటుంబ సభ్యుల దాడిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ సోమవారం ఫోన్‌లో ఆమెను పరామర్శించారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

నర్సంపేట రూరల్ : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన పట్టణంలోని సర్వాపురం శివారులో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలిలా.. పట్టణానికి చెందిన కొనకటి వెంకట్ ఖానాపురం నుంచి వస్తుండగా సర్వాపురం శివారులో రహదారిపై అతడి ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోయింది. వెంకట్ తలకు, చేతులకు, కాళ్లకు గాయాలయ్యాయి. స్థానికులు ఆయన్ను 108లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు.

అభివృద్ధి చూసే బీఆర్‌ఎస్‌లో చేరిక

● ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : గడచిన తొమ్మిదేళ్లలో చేపట్టిన అభివృద్ధిని చూసే ఇతర పార్టీల నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉప కులాల ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షుడు, దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన బొటికె సంజీవ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో సోమవారం చేరగా ఆయనకు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి..

కాంగ్రెస్ నుంచి దుగ్గొండికి చెందిన 15, ముద్దునూరులోని 10 కుటుంబాలు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సభ్యుడు తొగరు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఆరెల్లి నాగరాజు, బూర్గు అశోక్, పర్లపల్లి బాబు, బండారి రాజు, సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ కొంగర అరుణ రవి, తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట : బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే

మళ్లీ బీఆర్ఎస్ గెలుపు ఖాయం

నెక్కొండ : మళ్లీ బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ప్రజాకాంక్ష మేరకు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసినట్టు తెలిపారు. బీఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులే పార్టీ గెలుపునకు బాటలు వేస్తాయన్నారు. ప్రజలు బీఆర్ఎస్‌కు అధికారం కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు సంగని సూరయ్య, కొణిజేటి భిక్షపతి, ఎంపీపీ జాటోతు రమేశ్‌నాయక్, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేశ్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండ: కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

శరన్నవరాత్రి ఉత్సవాలు

నర్సంపేట : దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని పదో వార్డు పరిధిలోని పోచమ్మ ఆలయంలోని దుర్గామాతకు సోమవారం వేద పండితుడు నిశాంత్‌శర్మ పూజలు నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ పాల్గొన్నారు.

నెక్కొండ: మండల కేంద్రంలో అన్నపూర్ణదేవీ అలంకారణలో దుర్గామాత భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండలంలో దుర్గాదేవి బాలాత్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మల్లంపల్లిలో మాజీ సర్పంచ్ బైరి లలిత రమణారెడ్డి ప్రత్యేక పూజ చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండలో దుర్గామాతను ప్రతిష్ఠించారు. విగ్రహదాత, నెక్కొండ గ్రామీణ హితకారిణి సేవా సంఘం బ్రాంచి అధ్యక్షుడు గటిక మల్లయ్య ఉత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకులు నర్సింహులు, యాకూబ్, రాజు, రత్నం, తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట: పూజ చేస్తున్న కౌన్సిలర్, తదితరులు

పత్తి సాగులో అవగాహన కీలకం



గీసుకొండ : మాట్లాడుతున్న శాస్త్రవేత్త వీరన్న



ఖానాపురం : పంటలను పరిశీలిస్తున్న ఏఓ

గీసుకొండ : పత్తి పంట సాగు చేసే విషయంలో రైతులకు అవగాహన కీలకమని శాస్త్రవేత్త డాక్టర్ జి.వీరన్న తెలిపారు. మండలంలోని అనంతారం, ఎలుకుర్తి (హవేలీ)లో అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసిన పత్తి క్షేత్రాలను వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం సోమవారం సందర్శించి పరిశీలించింది. ఈ సందర్భంగా డాక్టర్ జి.వీరన్న మాట్లాడారు. పత్తి సాగులో రైతులు మెళకువలు పాటించాలని సూచించారు. పంటలో గులాబీ రంగు పురుగు నివారణకు ఎకరాకు 20 చొప్పున లింగాకార్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. పురుగు ఉధృతిని బట్టి ప్రొఫినోఫాస్ 2 లీటర్లు లేదా ధమోడికార్బ్ 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచ్చికారీ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు ఓంప్రకాశ్, వై.ప్రశాంత్, అశ్విని, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు అర్జున్ భావే, మూర్తి, రైతులు, ఏఈఓ విజయ్ పాల్గొన్నారు.

సూచనలు పాటించాలి

ఖానాపురం : రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి వరి పంటలో తెగుళ్లను నివారించాలని ఏఓ శ్రీనివాస్ కోరారు. మండలంలోని తుంగబంధం, ఖానాపురం పరిధిలోని వరి పంటలను సోమవారం ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. వరి పంట పిలక, పూత దశలో ఉన్న క్రమంలో ఉల్లికోడు, కంకినల్లి ఆశించే అవకాశం ఉన్నట్టు తెలిపారు. వాటి నివారణ కోసం ఫిప్రొనిల్ 2 ఎంఎల్, కంకినల్లి నివారణకు ప్రొపర్గైజట్ 1.5 ఎంఎల్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్ జిల్లా సభ్యుడు పూర్ణచందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

అనస్తీషియా దినోత్సవం



వర్ధన్నపేట : అంతర్జాతీయ అనస్తీషియా దినోత్సవాన్ని పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వైద్యులు కేట్ కట్ చేశారు. అనంతరం అనస్థీషియా వైద్యులు డాక్టర్ నర్సింహస్వామి, డాక్టర్ రాజ్‌కుమార్‌లను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నర్సింహస్వామి మాట్లాడారు. 1846 అక్టోబర్ 16న థామస్ మార్టన్ ఈథర్ అనే మత్తు పదార్థాన్ని తొలిసారిగా ఉపయోగించి నొప్పి తెలియకుండా శస్త్రచికిత్స నిర్వహించారని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

'గ్యారంటీ' పథకాల అమలు ఖాయం

● ఏఐసీసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే మాధవరెడ్డి

నర్సంపేట : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల అమలు ఖాయమని ఏఐసీసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. మండలంలోని ఇటుకాలపల్లి గ్రామానికి చెందిన పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెరుగు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కట్ల సుధాకర్, వార్డు సభ్యులు బూడిద రవి, సింగారపు భాస్కర్, ఆరెల్లి కుమార్, బషికె శివకుమార్, ఆకారపు రఘు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మాధవరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'అభివృద్ధిని విస్మరించి దోపిడీ'

నెక్కొండ : బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించి దోపిడీకి తెగబడిందని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆరోపించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ శ్రేణులు కాంగ్రెస్‌లో చేరగా వారికి మాధవరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. అధికార పార్టీ నాయకులు కేవలం డబ్బు సంచులను నమ్ముకొని ఎన్నికలకు వస్తుండగా తాను ప్రజల విశ్వాసాన్ని నమ్ముకున్నట్టు తెలిపారు. అనంతరం సీతారాంపురం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కట్కూరి కొండల్‌రెడ్డి, కత్తుల సుధాకర్, ఉపసర్పంచ్ కత్తుల సూరమ్మ, కోఆప్షన్ సభ్యులు కత్తుల పద్మ, కట్కూరి భాస్కర్‌రెడ్డి, బీజేపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు జక్కుల రవి, మహిళా అధ్యక్షురాలు జన్ను రజిత, సూరిపల్లి గ్రామం నుంచి రాచకొండ వెంకన్న, సాల్మన్, మటిట మొసయ్య, బంజరుపల్లి నుంచి బీజేపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లారెడ్డి, వార్డు సభ్యుడు పొన్నాల కుమారస్వామిలతోపాటు మరో 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి దొంతి కండువా కప్పి స్వాగతించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీశ్‌రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట : పార్టీలో చేరిన వారితో మాధవరెడ్డి

బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి..

చెన్నారావుపేట : చెన్నారావుపేట, ఈర్యతండాలకు చెందిన సుమారు వంద కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మాధవరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అక్కల్‌చెడ గ్రామానికి చెందిన మూడు కుటుంబాలు కూడా కాంగ్రెస్‌లో చేరాయి. అనంతరం మాధవరెడ్డి మాట్లాడారు. పార్టీలో చేరిన ప్రతీ ఒక్కరికి గుర్తింపు ఇస్తామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చదువుతోనే బంగారు భవిష్యత్

● బిట్స్ ప్రిన్సిపాల్ హరిహరణ్

నర్సంపేట రూరల్ : చదువుతోనే బంగారు భవిష్యత్ లభిస్తుందని పడతాయని బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్) కళాశాల ప్రిన్సిపాల్ హరిహరణ్ తెలిపారు. మండలంలోని లక్నెపల్లి గ్రామ శివారులోని బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సీఎస్ఈ, సీఎస్‌డీ, సీఎస్ఓ, మెకానికల్ ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. ఫ్రెషర్స్ డే వేడుకలను బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, బిట్స్ ప్రిన్సిపాల్ హరిహరన్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ప్రిన్సిపాల్ హరిహరణ్ మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల సెక్రటరీ రాజేశ్వర్‌రెడ్డి, అకాడమిక్ డీన్ డాక్టర్ నారాయణ, ఏఓ సురేశ్, స్టూడెంట్స్ అఫేర్స్ డీన్ ఫణీంద్ర, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిట్స్ ప్రిన్సిపాల్ హరిహరన్

బస్‌షెల్టర్ ప్రారంభం



గీసుకొండ : మండలంలోని గంగదేవిపల్లిలో బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్స్ (బిట్స్) ఆర్థిక సహకారంతో నిర్మించిన బస్‌షెల్టర్‌ను బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ దంపతులు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ విద్యాసంస్థల సెక్రెటరీ డాక్టర్ రాజేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం రాజేంద్రప్రసాద్ దంపతులను డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో మంచినీటి నిర్వహణ కమిటీ అధ్యక్షుడు గోనె కుమారస్వామి, వీఏఓ పెండ్లి సుధాకర్, వీఓ అధ్యక్షురాలు కూసం సరోజన, గంగా సేవాదళ్ యూత్ అధ్యక్షుడు మాడిశెట్టి రాము పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రం అప్పులపాలు

ఖానాపురం : బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల పాలైందని ఏఐసీసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ మిగులు నిధులతో ఉన్న తెలంగాణను అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేశాడని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని చెప్పారు. కాంగ్రెస్ పాలనతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. కాంగ్రెస్‌ను గెలిపించడానికి శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పాకాల నీటిని చివరి ఆయకట్టు వరకు అందించే దిశగా కృషి చేస్తామని చెప్పారు. అనంతరం ఖానాపురం, రాగంపేట, గొల్లగూడెంతండా, నాజీతండాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలగందుల రాజు, సర్పంచ్ చిరంజీవి, ఎంపీటీసీలు పూల్‌సింగ్, విజాకర్‌రావు, నాయకులు భిక్షంరెడ్డి, సాగర్‌రావు, ముఖేశ్, పాడుపుగంటి మధు, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

అత్యుత్తమ బోధనే 'ఆర్డీఎఫ్' ధ్యేయం

పర్వతగిరి : విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందించడమే ఆర్డీఎఫ్ ధ్యేయమని ప్రిన్సిపాల్ జనార్దన్ తెలిపారు. మండలంలోని కల్లెడలోని వనితా అచ్చుతపాయ్ జూనియర్ కళాశాలలో బీపీసీ పూర్తి చేసిన వి.ఉజ్వల ఎంసెట్‌లో ప్రతిభ చాటి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలోని వరంగల్ వ్యవసాయ కళాశాలలో ప్రవేశం సాధించగా ఆమెను ప్రిన్సిపాల్ జనార్దన్, అధ్యాపకులు కళాశాల ఆవరణలో సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడారు. ఆర్డీఎఫ్ కళాశాల విద్యార్థులకు బంగారు భవిష్యత్ కల్పించే దిశగా విద్యాబోధనలో ప్రమాణాలు పాటించడానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు, ఏఓ ఏకాంబరం, శ్రీలత, శ్రీరామ్మూర్తి, అశోక్, మహేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్, రమేశ్, దేవేందర్, సత్యనారాయణ, నాగరాజు, మహేశ్, మౌనిక, కమలేశ్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

దుస్తుల పంపిణీ



గీసుకొండ : కీర్తినగర్‌లోని బెయేర్షెబా కల్వరి చర్చ్‌లో క్రైస్ట్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో బ్రదర్ ప్రశాంత్ నేతృత్వంలో పాస్టర్లు పేద మహిళలకు సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. ఏటా రెండు సార్లు పేదలకు సహాయం అందిస్తున్నట్లు పాస్టర్లు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్లు ప్రవీణ్ జోసెఫ్, బాబు కుట్టి, లవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఏసీడీ పేరుతో రూ.కోట్లు వసూలు

నర్సంపేట : అడిషనల్ కన్జ్యూమర్ డిపాజిట్ (ఏసీడి) పేరుతో పేద, మధ్య తరగతి ప్రజల నుంచి మీటరుకు రూ.3–5 వేల చొప్పున బీఆర్ఎస్ ప్రభుత్వం, విద్యుత్ శాఖ కోట్లాది రూపాయలు వసూలు చేసిందని మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ తెలిపారు. పట్టణంలోని ఇందిరానగర్‌లో సోమవారం 'గడప గడపకు కాంగ్రెస్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబయ్యగౌడ్ మాట్లాడారు. ఆ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. తొమ్మిదేళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వని బీఆర్ఎస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ సాధ్యం కాని హామీలను గుప్పిస్తూ ఓట్లు దండుకునే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీ కొట్టారని ఆరోపించారు. కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మెరుగు సాంబయ్య, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మసూద్ బేగ్, మైనార్టీ సెల్ నాయకుడు అయూబ్, పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగంగౌడ్, బాణాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న సాంబయ్య గౌడ్, తదితరులు

అప్రమత్తతతో సీజనల్ వ్యాధులకు చెక్

నెక్కొండ : అప్రమత్తంగా ఉండడం ద్వారా సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టొచ్చని వైద్యాధికారి అరుణ్ కుమార్ తెలిపారు. మండలంలోని అలంకానిపేట పీహెచ్‌సీ పరిధిలోని నాగారంలో సోమవారం సుమారు 70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారి అరుణ్‌కుమార్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నివారణకు అందరూ పాటుపడాలని కోరారు. వైద్య సిబ్బంది ఇంటింటా జ్వర సర్వే నిర్వహించాలని, జ్వర బాధితులు త్వరితగతిన వైద్యులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జల్లె సుదర్శన్, సూపర్‌వైజర్ రాజు, సిబ్బంది ప్రవళిక, పద్మ, ఆశ కార్యకర్తలు అరుణ, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.



రోగులను పరీక్షిస్తున్న అరుణ్‌కుమార్

'కేటీఆర్ వ్యాఖ్యలు సరికాదు'

దుగ్గొండి : ప్రవళిక ఆత్మహత్య విషయంలో మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు సరికాదని జనసేన నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేరుగు శివకోటియాదవ్ అన్నారు. మండలంలోని బిక్కాజిపల్లిలో ప్రవళిక తల్లిదండ్రులు లింగయ్య–విజయను ఆయన సోమవారం పరామర్శించారు. ప్రవళిక చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వంగ మధు, ఓర్సు రాజేందర్, రొడ్డ శ్రీకాంత్, గద్దల కిరణ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయి గుర్తింపు

శాయంపేట : ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని ప్రజ్వల్ రైతు కోసరి గోపాల్ అన్నారు. మండలంలోని వసంతాపూర్‌లో సోమవారం జరిగిన అంతర్జాతీయ ఐడీహెచ్, బీసీఐ నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. బీసీఐ, డబ్ల్యూడబ్ల్యూఎస్ ఇండియా సహకారంతో నిర్వహిస్తున్న బీసీఐ, హెచ్ అండ్‌ఎం ప్రాజెక్టు కార్యక్రమాల గురించి పాలుపంచుకున్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కమిటీల ఎన్నిక

రాయపర్తి : మండలంలోని తిర్మలాయపల్లిలో కాంగ్రెస్ బూత్, అనుబంధ సంఘాల కమిటీలను సోమవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు, జినుగు రత్నాకర్ రెడ్డి మాట్లాడారు. పార్టీ అధ్యక్షుడిగా పాశం సరోత్తమ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా అన్నెపు అంజయ్య, కార్యదర్శిగా ముద్రబోయిన రమేశ్, కోశాధికారిగా వశపాక నర్సయ్య ఎన్నికైనట్టు తెలిపారు. యూత్ అధ్యక్షుడిగా బండి రమేశ్, ప్రధాన కార్యదర్శిగా వశపాక సునీల్, బీసీ సెల్ అధ్యక్షుడిగా కొంక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కుమారస్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వశపాక ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా వశపాక కొమురయ్య, సభ్యులుగా బరిగెల దుర్గయ్య ఎన్నికైనట్టు చెప్పారు. బూత్ కమిటీల అధ్యక్షులుగా రాంచంద్రారెడ్డి, రవీందర్‌లను ఎన్నుకున్నట్టు వివరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్‌లు జనగం యాకయ్య, పీరని ప్రవీణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు, రత్నాకర్‌రెడ్డి

'అరూరి'ని భారీ మెజార్టీతో గెలిపించాలి

వర్ధన్నపేట : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న అరూరి రమేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు కౌన్సిలర్ తుమ్మల రవీందర్, పార్టీ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి కోరారు. పట్టణంలోని ఎంఎంఆర్ గార్డెన్స్‌లో బూత్ కమిటీలను సోమవారం నియమించారు. అనంతరం రవీందర్, కుమారస్వామి మాట్లాడారు. ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోపాటు మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను అమలు చేయనున్నట్టు తెలిపారు. ఈ విషయాలను ప్రజలకు వివరించి చైతన్యవంతం చేయాలని కోరారు. కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. కార్యక్రమాల్లో నాయకులు తుమ్మల సోమనాథం, నందిపాక భాస్కర్, కొండేటి మహేందర్, జన్ను నవీన్, సర్పంచ్ మునిగాల సృజన రాములు, నాయకులు చీటూరి శ్యామ్, ఇల్లందుల మంజుల, యాకర సందీప్, ఏలియా తదితరులు పాల్గొన్నారు.



బూత్ కమిటీ సభ్యులతో కుమారస్వామి

'బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం'

దామెర: రాష్ట్ర అభివృద్ధి బీజేపీతో సాధ్యమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీప్రసాదరావు అన్నారు. మండల కేంద్రంలో గడపగడపకు తిరుగుతూ పరకాల నియోజకవర్గంలో పోటీ చేసే తమ పార్టీ అభ్యర్థికి ఓటువేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని పోగొట్టుకోవద్దని కోరారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు మాయమాటలు చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు, ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్‌కుమార్, జిల్లా యువమోర్చ కోశాధికారి సూచందర్, జిల్లా కిసాన్‌మోర్చ ఉపాధ్యక్షుడు గంకిడి బుచ్చిరెడ్డి, మండల కార్యదర్శి బిల్లా రమణారెడ్డి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు పిట్టల రమేష్, మండల నాయకులు మేరుగు శ్రీను, ఎక్కలదేవి రమేష్, దామెర పృథ్వీరాజ్, కన్నె కొమురయ్య, సండేసారి సంతోష్, మాడబోయిన సాంబరాజు పాల్గొన్నారు.